# కావలి మున్సిపాలిటీకి అవార్డు : మంత్రి నారాయణ చేత అవార్డు అందుకున్న కమిషనర్

**విశాలాంధ్ర -కావలి :** పి.యం స్వానిధి లోన్స్ ఇప్పించే క్రమంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ చూపించి రాష్ట్రంలోని 15 ఉత్తమ మున్సిపాలిటీల్లో కావలి మున్సిపాలిటీకి అర్హత సాధించడంతో అవార్డు దక్కింది. ఈ అవార్డును కావలి మున్సిపాలిటీ తరఫున కమిషనర్ జి శ్రావణ్ కుమార్ మంగళవారం పురపాలక మంత్రి పొంగూరు నారాయణ చేతుల మీదగా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కి మెప్మా సిబ్బంది ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.


# విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 30, అక్టోబరు -2024 4 పేజీలు

## 20 వేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులను చేద్దాం

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ స్పష్టీకరణ

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** జిల్లాలోని 18 సంవత్సరాలు దాటిన సుమారు 20 వేల మంది నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులను చేయడానికి ఉల్లాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ అన్నారు. ఉల్లాస్ పై ఎంపీడీవోలు, ఏపీఎంలకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని డిఆర్డిఏ సమావేశపు హాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యులుగా చేయడంలో ఎంపిడిఓలు,వయోజన విద్య ఎపిఒలు పూర్తి సహకారం అందించాలన్నారు.గ్రామాలలో నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘ సభ్యులు, అంగన్వాడీ ఆయాలు, నైట్ వాచ్మన్లు తదితరులను గుర్తించి ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యులుగా చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో జిల్లాలోని నిరక్షరాస్యులకుప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యా శాస్త్రం మాత్రమే కాకుండా 21వ శతాబ్దపు పౌరునికి అవసరమైన క్రిటికల్ లైఫ్ స్కిల్స్ (ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్ష రాస్యత, వాణిజ్య నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ

2

## తేజ అపహరణపై వీడిన మిస్టరీ ..!

**బిడ్డ తల్లిదండ్రులను విచారించిన నెల్లూరు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ పోలీసుల అదుపులో అనుమానితరాలు..ఇంతవరకు ఆచూకీ తెలియని వైనం ఎట్టకేలకు తల్లి ఒడికి చేరిన చిన్నారి**

**విశాలాంధ్ర- కావలి :** కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ లో నివాసముంటున్న పల్లపు సూర్యనారాయణ-రాజేశ్వరి దంపతుల కుమారుడు తేజ ఒక సంవత్సరం మూడు నెలల బాబు సోమవారం ఉయ్యాల్లో ఉండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారని బిడ్డ తల్లి దండ్రులు టూ టౌన్ పోలీసులు ఫిర్యాదు చేయటం అందరికి తెలిసిన విషయమే. ఈ బిడ్డ కిడ్నా ఉదాంతం కావలి పట్టణంలో పెద్ద హాట్ టాపిక్‌గా మారింది. జిల్లాలోనే కావలిలో ఉయ్యాల బిడ్డ అపహరణకు గురైన వార్త సంచలనం రేపింది. మంగళవారం నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ కావలికి వచ్చారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసుల అదుపులో ఉన్న మహిళను విచారించారు. అనంతరం అపహరణకు గురైన బిడ్డ తల్లిదండ్రుల ఇంటికి ఎస్పీ జి కృష్ణ కాంత్, కావలి డిఎస్పి పి.శ్రీధర్ వెళ్లి ఆ తల్లిదండ్రులను విచారించారు. ఆ విచారణలో పలు అనుమానాలు పోలీసుల దృష్టికి వచ్చి ఉండవచ్చు. కానీ ఎక్కడ మీడియాను అనుమతించకపోవడంతో అనుమానాలు రేటకేత్తుతున్నాయి. సోమవారం మధ్యాహ్నం కిడ్నాప్ కు గురైన బిడ్డ తేజను ఇంతవరకు పోలీసులు కనుక్కోపోవటంతో ప్రజల్లో అనుమానాలు బలపడుతున్నాయి. లా అండ్ ఆర్డర్ కే సవాల్‌గా మారిన ఈ కిడ్నాప్ ఉదాంతం జిల్లాలోని కలకలం రేపింది. ఇంతమంది పోలీస్ వ్యవస్థ ఉన్నప్పటికీ కిడ్నాప్ గురైన బిడ్డ ఆచూకీ తెలుసుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని కావలి పట్టణంలో బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతకీ కిడ్నాప్‌కు గురైన బాలుడు తేజ క్షేమంగా ఉన్నాడా?. లేక కిడ్నాప్ చేసిన వ్యక్తులు హత్య చేసి ఉంటారా? అనే అనుమానాలు ఈపాటికే పట్టణంలో చక్కెర్లు కొడుతున్నాయి.

### పోలీసుల అదుపులో అనుమానితురాలు.!

ఉయ్యాల్లో ఉన్న తేజను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లారని బాధిత తల్లిదండ్రులు సోమవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ఘటన స్థలానికి కావలి డిఎస్పి

2

## బియ్యం ఎగుమతులకు కృష్ణపట్నం పోర్ట్ అవకాశం కల్పించాలి

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** ఆదాని కృష్ణపట్నం పోర్టు కంటైనర్ల ద్వారా బియ్యం ఎగుమతులు చేయుట గురించి స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ నెల్లూరు జిల్లా రైస్ బిల్డింగ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావేలమూరి రంగయ్య నాయుడు, మునగ నాగేశ్వరరావులుమాట్లాడుతూనెల్లూరు జిల్లాలో ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు విపరీతంగా పండే అవకాశం ఉంది. అయితే పంటలు బాగా పండినప్పుడు బియ్యం కూడా ఎక్కువగా తయారు అవుతాయి.కావున సదరు నెల్లూరు జిల్లాలో పండిన వరి బియ్యం ఇతర దేశములకు కృష్ణపట్నం పోర్టు ద్వారా మేము పంపదలచుకుంటున్నామని తెలిపారు.కావున కృష్ణపట్నం పోర్టు వారు కంటైనర్ ద్వారా మాకుఎగుమతులకు అవకాశం కల్పించాలని కోరారు.గత సంవత్సరంలో పచ్చి బియ్యానికి ఉప్పుడు బియ్యానికి అనేకమైనటువంటి ఆంక్షలు, పన్నులు ఉండేవి ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వం వారు బియ్యం పై ఆంక్షలును పన్నులను తీసివేసినారు. కావున మన జిల్లాలో ఉన్నటువంటి కృష్ణపట్నం పోర్టు ద్వారా బియ్యము పంపాల్సిన ఆవశ్యము ఏర్పడుతున్నది. ప్రస్తుతము ఎక్కడో సుదూరానున్న చెన్నై తూత్తుకుడి పోర్టుల ద్వారా బియ్యము పంపిస్తున్నాము. ఇది చాలా వ్యయ ప్రయాసలతో కూడిన పనిగా ఉన్నది. అందువలన సుదూర ప్రాంతమునకు రవాణా చేయ దలిస్తే ఖర్చులు విపరీతంగా పెరుగుతాయని తెలియజేశారు.ఇవన్నీ రైతుల మీద భారము పడుతున్నవే కావున నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి కృష్ణపట్నం పోర్టు ద్వారా బియ్యం ఎగుమతులుకు అనుమతి ఇవ్వవలసిందిగా ఆదాని పోర్టు వారిని కోరుతున్నాము వారు తెలిపారు.

## రిస్క్‌తో కూడికున్నది పోలీసు విధి నిర్వహణ : ఎఎస్‌పి సౌజన్య

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:** పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు పోలీసుల త్యాగాలపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య మాట్లాడుతూ ఎటువంటి సమస్య, విపత్కర పరిస్థితులు వచ్చినా మొదట గుర్తు వచ్చేది పోలీసే. పోలీసు విధి నిర్వహణ శ్రమతో కూడుకున్నది అని అడిషనల్ యస్పి అన్నారు.సమసమాజం కోసం, ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు విధి నిర్వహణలో శ్రమించే పోలీసుల త్యాగాలను ఎన్నటికీ అందరంగుర్తుంచుకోవాలి.సమాజంలో పోలీసుల పాత్ర,విధులు, త్యాగాలపై ప్రజల్లో అవగాహన కలిగి ఉంటే తద్వారా పోలీసులపై గౌరవం పెరుగుతుందన్నారు. యువత గంజాయికి దూరంగా ఉండాలి. గంజాయితీసుకోవడం ప్రారంభమైసరదా జీవితాన్ని సర్వనాశనం చేస్తుంది. కనుక యువత అటువంటి అలవాట్లకుదూరంగా ఉండాలని, ప్రజల ప్రాణ, మాన, ధనాన్ని కాపాడుటలో, శాంతి భద్రతల పరిరక్షణ, ఉగ్రవాద, తీవ్రవాద చర్యలు అరికట్టుటలో పోలీసుల పాత్ర అమోఘం- మోటివేషనల్ స్పీకర్ నరసింహారెడ్డి అన్నారు.యువత పోలీసు శాఖ వైపు ఆసక్తి చూపాలని, యువత ప్రేమ పేరుతో మోసపోవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీఇవ్వద్దని, తల్లిదండ్రులను తప్ప అనామకులను నమ్మవద్దని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. టౌన్ డిఎస్పి శ్రీనివాస రెడ్డిమాట్లాడుతూచదువుతోనే గౌరవం అన్నీ పొందవచ్చు కనుక విద్యార్థులు చిన్నతనం ఉంటే తమ విద్యపై ఆసక్తి చూపుతూ అదే విధంగా విద్యతో పాటు ఆటలు కూడా ఆడాలని అలా ఆడటం వల్ల శారీరకం కాకుండా దృఢంగా తయారయ్యే అవకాశం ఉందన్నారు.అనంతరం పలువురు పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడుతూ పోలీసుల త్యాగాలను యువత

2

## సకాలంలో స్పందిస్తే పక్షవాతాన్ని జయించవచ్చు : డాక్టర్ బింధుమీనన్

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** పక్షవాతం సోకినప్పుడు ప్రతీ నిముషం ఎంతో విలువైందని, ఎంత త్వరగా రోగిని వైద్యుని వద్దకు తీసుకెళ్తే అంత త్వరగా పక్షవాతం నయమవుతుందని నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజీ విభాగ అధిపతి డాక్టర్ బింధు మీనన్, హాస్పిటల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరాం సతీష్ అన్నారు. ప్రపంచ స్ట్రోక్ డేను పురస్కరించుకుని మంగళవారం అపోలో హాస్పిటల్‌లో ఉచిత న్యూరాలజీ వైద్య శిభిరం జరిగింది. ఇందులో భాగంగా పలువురికి ఉచిత పరీక్షలను నిర్వహించారు. అలాగే స్ట్రోక్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఒక వేళ స్ట్రోక్ వస్తే ఎంత సమయంలోపు వైద్యుని వద్దకు తీసుకెళ్లాలి అనే తదితర అంశాలను డాక్టర్ బింధు మీనన్, ఇతర వైద్య బృందం తెలియజేశారు. నెల్లూరు అపోలో హాస్పిటల్ లో స్ట్రోక్ కు గురైన రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయనే విషయాలనుకూడావివరించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ బింధు మీనన్, డాక్టర్ శ్రీరాం సతీష్ పక్ష వాతం గురించి మాట్లాడారు. పక్షవాతం పెను ఉత్పాతం అని, మెదడులో సునామీగా విరుచుకుపడి, చెట్టంత మనిషిని సైతం కుప్పకూలుస్తుందని హెచ్చరించారు. పక్షవాతం బారిన పడితే శరీరంలో సగ భాగం చచ్చుబడిపోతుందని, కాలు చేయి ఆడదని, నోట మాట రాదని, మొత్తంగా ఆ మనిషి అనుభవించే దురవస్థకు అంతే ఉండదని పేర్కొన్నారు. సమాజంలో అధిక సంఖ్యలో ప్రజలను వికలాంగులుగా మారుస్తున్న అతి పెద్ద సమస్య పక్షవాతం అని తెలియజేశారు.మెదడులో ఉన్నట్టుండి రక్తనాళాలు పూడుకుపోయి, కొంత భాగానికి రక్త సరఫరా నిలిచిపోతే ఆ భాగం చచ్చుబడిపోతుందని దాని కారణంగా మనిషి పక్షవాతంనీకీ గురురౌతాడని వెల్లడించారు. ఆ సమయంలో రోగిని ఎంత త్వరగా వైద్యుని వద్దకు తీసుకెళ్తే అంత త్వరగా పక్షవాతం నయమవుతుందని చెప్పారు. పక్షవాతానికి గురౌనప్పుడు ప్రతీ నిముషం ఎంతో కీలకమైందని, సకాలంలో వైద్యుని వద్దకు తీసుకెళ్లి వైద్యం అందిస్తే పూర్తిగా కోలుకోవచ్చునని పేర్కొన్నారు. బీపీ బాగా పెరగడం, ఊపిరి సరిగా తీసుకోకపోవడం, వాంతులు అవుతున్నట్లు ఉండటం ఇవన్నీ పక్షవాతం రావడానికి ముందు కనిపించే సంకేతాలని వైద్యులు తెలియజేశారు. హై బీపి, దూమపానం, మద్య పానం, హై షుగర్ ఉన్నవాళ్లకు పక్షవాతం సంభవించే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. నెల్లూరు అపోలో హాస్పిటల్‌లో స్ట్రోక్ కు అత్యాధునికి వైద్య సేవలతో పాటూ, ఆధునికి వైద్య పరికరాలు కూడా అందుబాటులో ఉన్నాయని, తక్కువ ఖర్చుతోనే వైద్య సేవలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో న్యూరాలజీ వైద్యులు డాక్టర్ రష్మి, డాక్టర్ శివ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## రిస్క్‌తో కూడికున్నది పోలీసు విధి నిర్వహణ : ఎఎస్‌పి సౌజన్య

(మొదటి పేజీ తరువాయి)
కష్టపడే మనస్తత్వం,మంచి భావాలనుపెంపొందించుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. 1959, అక్టోబరు 21 హిమాలయాల్లోని లడక్ లో జవానులును బలిగొనడంతో వారి వీర మరణానికి చిహ్నంగా ప్రతి సంవత్సరం సంస్మరణ దినం జరుపుకుంటున్నాము. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన బలిమెల దుర్ఘటన వంటి పలు ఘటనలు మనసును కలిచి వేస్తాయ అన్నారు.అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు చేస్తున్న త్యాగాలను గురించి తెలియజేస్తూ, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డీస్పీ వెంకటేశ్వరరావు, డీటీసీ డీస్పీ గిరిధర్, డీటీసీ సీఐ నాగేశ్వరమ్మ, ఎస్బిసిఐ బి.శ్రీనివాసరెడ్డి, ఆర్ ఐ వెల్ఫేర్ రాజారావు, ఆర్ ఐ హెూంగార్డ్ థామస్ రెడ్డి ,పోలీస్ అధికారులు, సిబ్బంది, పలు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మిస్టరీగా మారిన తేజ అపహరణపై అనుమానాలు..!

(మొదటి పేజీ తరువాయి)
పి శ్రీధర్ కావలి టూ టౌన్ సిఐ కొండవీటి శ్రీనివాసులు సిబ్బందితో వెళ్లి విచారించారు. సీసీ ఫుటేజ్ లను ఆధారంగా చేసుకుని ఓ మహిళను అనుమానితురాలుగా భావించి టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నుంచి పోలీసుల అదుపులో ఉన్న అనుమానితురాలు పోలీసుల విచారణలో బాబు కిడ్నాప్ ఉదాంతం పై నిజాలు చెప్పిందా?. లేదా మౌనంగానే ఉన్నదా అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. బాబు క్షేమంగా ఉంటే పోలీసుల విచారణలో చెప్పాలి. లేదా బాబును హత్య చేసి ఉంటే ఆ విషయమైనా పోలీసుల ముందు ఒప్పుకోవాలి. జిల్లా పోలీసులకే సవాల్గా మారిన బాలుడు కిడ్నాప్ ఉదాంతం ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆధ్వర్యంలో చాకచక్యంగా చేదిస్తారా? లేక ప్రజల్లో పోలీసుల మీద ఉన్న అభద్రతభవాన్ని నిజం చేస్తారా అనేది కాలమే సమాధానం చెప్పాలి.

## ఎట్టకేలకు తల్లి ఒడికి చేరిన చిన్నారి

కావలి పట్టణంలో అపహరణకు గురైన ఊయల్లో ఉన్న 15 నెలల చిన్నారి ని పోలీసులు మంగళవారం చేధించారు. చిన్నారి తల్లి పల్లపు రాజేశ్వరి కి స్నేహితురాలైన స్వరూప అనే మహిళ ఈ ఘాతకానికి పాల్పడింది. ఎస్పీ కృష్ణ కాంత్ వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకొని ఈ కేసుపై ప్రత్యేక దృష్టికి పెట్టారు. మంగళవారం దర్యాప్తులో వేగం పెంచారు. దీంతో కావలి పోలీసులు తమ సామర్థ్యాన్ని, అస్త్రశస్త్రాలు ఉపయోగించి సీసీ కెమెరా వీడిలో ఉన్న మహిళను గుర్తించారు. ఆమె వివరాలు సేకరించి ఆమె ఎక్కడ ఉందో వేగంగా దర్యాప్తు చేసి గుర్తించారు. అపహరణ చేసిన చిన్నారి ని వెంట పెట్టుకొని స్వరూప ప్రకాశం జిల్లాలోని పొన్నలూరులో ఉన్నట్లుగా గుర్తించారు. దీంతో అక్కడ పోలీసలను అలెర్ట్ చేయడంతో, స్వరూపను ఆమెతో ఉన్న చిన్నారి అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు పొన్నలూరుకు వెళ్లి కావలి పోలీసులు చిన్నారిని, అపహరణకు పాల్పడిన స్వరూపను కావలికి తీసుకు వచ్చారు. ఈ వివరాలను కావలి డీఎస్పీ విలేకరులకు వివరించారు.

## 20 వేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులను చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)
మరియు అవగాహన) వంటి ఇతర విభాగాలను కూడా అందించడం ఈ పథకం యొక్క లక్ష్యమన్నారు. ఇందుకోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్ కూడా తయారు చేసారన్నారు.జిల్లాలో 2 మండలాల్లో సదరు యాప్ ను ప్రయోగాత్మక టెస్ట్ కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జిల్లాలో సాక్షరత భారత్ ద్వారా నిరక్షరాస్యతను తగ్గించి, అక్షరాస్యతా శాతం పెంచేందుకు అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు ఈసారి డిఆర్డిఏ ను కూడా ప్రభుత్వం భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం నవంబర్ మాసంలో రెండు వారాలపాటు నిరక్షరాస్యుల వివరాల కోసం ప్రత్యేక సర్వే నిర్వహించాలన్నారు. ఎంపీడీవోలు, ఏపీఎంలు వ్యక్తిగత శ్రద్ధ పెట్టి పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం గురించి పట్టణాలు ,గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వయోజన విద్య జిల్లా ఉపసంచాలకులు మహమ్మద్ ఆజాద్ మాట్లాడుతూ నిరక్షరాస్యులైన స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రభుత్వ బడుల్లో పనిచేసే ఆయాలు, కుక్స్, హెల్పర్లు, నైట్ వాచ్మెన్లు, అంగన్వాడీ వర్కర్లు తదితర లక్ష్య గ్రూపులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు అధికారులులందరూ కృషి చేయాలన్నారు. గ్రామస్థాయిలోని ప్రతి అంగన్వాడి సెంటర్ సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వయోజన విద్యా కేంద్రంగా పనిచేస్తుందన్నారు.ఉల్లాస్‌ను పటిష్ఠంగా అమలు చేయడానికి మండల స్థాయిలో ఎంపిడిఓ అధ్యక్షతన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, జిల్లాలోని అందరు ఎంపీడీవోలు డి ఆర్ డి ఎ ఏపీఎంలు పాల్గొన్నారు.

## రైతు సంఘం నాయకులు వీరారెడ్డికి సతీ వియోగం

**విశాలాంధ్ర -కందుకూరు రూరల్ :** సిపిఐ నాయకులు, రైతు సంఘం విభాగం బాధ్యులు వీరారెడ్డి సతీమణి అంజమ్మ మంగళవారం వేకువ జామున, గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. దీంతో ఇటు సిపిఐ పార్టీలోనూ, అటు వీరారెడ్డి నివాస ప్రాంతంలోనూ తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న వెంటనే పలువురు సిపిఐ నాయకులు, బంధు,మిత్రులు వీరారెడ్డికి తమ సంతాపాన్ని తెలియజేశారు. వీరారెడ్డి., వారి సతీమణి అంజమ్మ ఇరువురు కూడా కమ్యూనిస్టు భావజాలం ఉన్న కుటుంబాల నుండి పెరిగినవారు . కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలోనూ, పేద ప్రజలకు ఇబ్బందులు తలెత్తిన తరుణంలోనూ వీరారెడ్డి,వారి ఇబ్బందులను తొలగించడంలో ముందుంటారనేది జగద్విథితం.. అలాంటి నాయకునికి సతీ వియోగం హఠాత్తుగా ఊహించని రీతిలో కలగడం కడు శోచనీయమని, పలువురు వీరారెడ్డి స్నేహితులు బాధాతప్త హృదయాలతో అంటున్నారు.

## పునరావాసం చూపకుండా ఖాళీ చయించడం ఏంటి?

**విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం:** బుచ్చిరెడ్డిపాళెం పట్టణం గాంధీ నగర్ లో నివాసం ఉంటున్న పందుల పెంపకం దారులను ఖాళీ చేయించి వారిని జగనన్న కాలనీ చుట్టూ తిప్పడం దారుణమని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ముత్యాల గురునాథం ప్రశ్నించారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో 30 సంవత్సరాలకు పైబడి పాములవాళ్లు పందులను పెంచుకుంటూ ఉన్నారని, కాలక్రమేణా వారు ఇంటి పనులు ,ఇటుక బట్టీలు పనులకి, చెక్క రిక్షాలు , సిమెంటు షాపుల్లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా రాజకీయ పార్టీల నాయకులు వారిని తమ సొంత అవసరాలకు ఉపయోగించుకుంటూ వారిని పెడమార్గం పట్టించారు అన్నారు. వారిలో మార్పు తీసుకుని వచ్చి సమాజంలో మనుషులుగా జీవించేందుకు కృషి చేయాల్సిన ప్రభుత్వం ఆ వైపు ప్రయత్నించలేదన్నారు. వారిని ఇక్కడ ఉన్న స్థానం నుంచి ఖాళీ చేయించి వేరే స్థలంలోకి మార్చాలనుకోవలన్నప్పుడు. మండల స్థాయి అధికారులు మరియు అఖిల పక్షం రాజకీయ నాయకులతో నిర్వహించి, ముందుగా పందులు పెంపకం దారులు ఎంతమంది ఉన్నారో గుర్తించి వాళ్ళలో ఆధార్, కార్డులు రేషన్ కార్డులు ఎంతమందికి ఉన్నాయో పరిశీలించి వారికి ఎన్ని ఇంటి స్థలాలు ఇవ్వాలని నిర్ణయించుకొని వారికి ప్రత్యేక స్థలం కేటాయించి అనంతరం వారిని ఇక్కడి నుండి తరలిస్తే సమస్య ఉండేది కాదని, అట్లా కాకుండా అధికారులే సొంత నిర్ణయాలు తీసుకొని మూడు రోజులుగా వారిని పట్టణంలో పలు ప్రాంతాలు తిప్పడం అక్కడ స్థానికులు వారు అక్కడ నివసించేందుకు అంగీకరించకపోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడ్డాయి. స్థానికులు రోడ్డెక్కారు . ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు ప్రశాంత్ రెడ్డి గారు చొరవ తీసుకొని అధికారులతో మాట్లాడి వారికి ఏదో ప్రాంతంలో స్థలం కేటాయించి అక్కడ వారిని ఉండేటట్లుగా చేయాలన్నారు. మూడు రోజులుగా వాళ్ళు నివాసాలు కోల్పోయి గర్భిణీలు, చిన్నపిల్లలు తీసుకొని పలు ప్రాంతాలు తిరగడం దారుణంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానీ భాషా పాల్గొన్నారు.

## ముగ్గురు పేకాటరాయుల్లు అరెస్ట్

**విశాలాంధ్ర - దగదర్తి :** కామినేనివారి పాలెం - నాగులవరం మధ్య గల అటవీ ప్రాంతంలోని పేకాట స్థావరాలపై దగదర్తి పోలీసులు దాడులు నిర్వహించి పేకాటరాయుల్లు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.51, 330 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, కోడిపందాలు, పేకాట తదితర జూదాలు నిర్వహించిన కఠినమైన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

## ఉత్తర కాలు పూడికతీత పనులు ప్రారంభం

**విశాలాంధ్ర - దగదర్తి :** గత వైసీపీ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యానికి గురి అయిన దగదర్తి మండ లంలోని ఆరు పంచాయ తీలకు సాగునీరు, త్రాగు నీరు అందించే సోమశిల ఉత్తర కాలువ పనులను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశానుసారం సోమవారం పూడికతీత పనులను ప్రారం భించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దుండిగం మాజీ సర్పంచ్ కాంద్ర కోటయ్య నాయుడు, రెడ్డిమాచు రవీంద్ర నాయుడు, చేజర్ల ప్రభాకర్ రెడ్డి, పాపన మల్లికార్జున రెడ్డి, చెన్నూరు సర్పంచ్ వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొని పనులను ప్రారంభించారు. రైతుబిడ్డగా కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి రైతుల కోసం శ్రమించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**విశాలాంధ్ర -మనుబోలు:**2024 సంవత్సరములో భాగంగా పావర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మనుబోలు ఆద్వర్యంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, మడమనూరులో మంగళవారం పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కే.పరమేశ్వరరావు మాట్లాడుతూ, అవినీతి రహిత దేశం కోసం అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. పిల్లలు చిన్నానాటినించే నిజాయితీ గా ఉంటూ దేశ అభివృద్ధిలో పాల్గొనాలని వాపోయారు. అనంతరం పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ రాములు, డినేష్ రెడ్డి, చీఫ్ మేనేజర్, పవర్గ్రిడ్, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు రాధ కృష్ణ, ఉపాద్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## హేతువాద సంఘ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**విశాలాంధ్ర- కందుకూరు రూరల్ :** నెల్లూరు జిల్లా కందుకూరులో ఏపీ హేతువాద సంఘ మహా సభల గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ప్రకాశం జిల్లా ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో నవంబర్ 9-10 తేదీలలో జరగనున్న ఏపీ హేతువాద సంఘ మహాసభలను నెల్లూరు జిల్లాలోని మేధావులు, ఆలోచనాపరులు, విద్యార్థులు, మహిళలు విరివిగా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. అనంతరం ప్రసంగించిన ప్రముఖ సైకా లజిస్ట్ డాక్టర్ వసుపులేటి పాపారావు మాట్లాడుతూ ఏపీ హేతువాద సంఘం మహాసభలు మన పక్క జిల్లా.. ప్రకాశం జిల్లాలోని ఒంగో లులో జరపటం జ్ఞానార్జన కోరుకునే వారికి ఒక మంచి అవకాశం అని అన్నారు. దేశంలోనే ఉన్నతమైన శాస్త్రీయ దృక్పథం కలిగిన నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రసంగిస్తారన్నారు. అలాగే మతోన్మాదం వెర్రి తలలు వేస్తూ అశాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతున్న ప్రస్తుత పరిస్థితులలో హేతువాదమే ..సైన్సు టెక్నాలజీ రంగాలకు సంజీవిని అని ఆయన అన్నారు. మరో వక్త హ్యూమనిస్ట్ అసోసియేషన్ కన్వీనర్ గౌస్ ప్రసంగిస్తూ లౌకిక వాద భారతదేశాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ హేతుబద్ధత ప్రాముఖ్యతను గుర్తించి హేతుబద్ధంగా ఆలోచన విధానాన్ని మలచుకోవాల్సిన అవసరం భావితరాలకు ఉందని వారి భవిష్యత్తు కోసం హేతువాద ఉద్యమాన్ని బలపరచాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో హేతువాద సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు యం. కె. బేగ్, నేచర్ పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానం హుండీ లెక్కింపు

**విశాలాంధ్ర -బుచ్చిరెడ్డిపాలెం:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసియున్న ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ జొన్నవాడ కామాక్షితాయి దేవస్థానము నందు బుధవారం హుండీలు లెక్కింపు కార్యక్రమం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారులు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో హుండీలు తెరిచి భక్తులు శ్రీవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. 2024 సెప్టెంబర్ 4 నుండి 2024 అక్టోబర్ 29 వరకు అనగా 56 రోజులకు గాను శ్రీ వార్ల ప్రధాన ఆలయ హుండీలు ద్వారా ఆదాయం రూ. 2818925 అన్నదానం హుండీలకు రూ. 158863 భక్తులు శ్రీవార్ల హుండీ ద్వారా సమర్పించారు. బంగారు వస్తువులు 88 గ్రాములు 870 మిల్లి గ్రాములు, వెండి వస్తువులు 128 గ్రాములు, యూఎస్ఏ డాలర్లు 11 సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి ,ఆర్ కృష్ణ చైతన్య, ఇన్స్పెక్టర్ దేవదాయ శాఖ, నెల్లూరు, దేవస్థాన సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి,స్థానిక ఏపీజీ బ్యాంక్ అధికారులు, ఆలయ సిబ్బంది, విద్యాసాగర్ కృష్ణ అధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగులు, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల బీమా పథకంపై అవగాహన

**విశాలాంధ్ర-వలేటివారిపాలెం** : మండలంలోని శాఖవరం. కొండ సముద్రం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎం.హేమంత్ భరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ మాట్లాడుతూ ఈ రబీ సీజన్లో సాగు చేసిన వరి, మినుము మరియు శనగ పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద పి ఎం ఎఫ్ బి వై రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం నగదు చెల్లించి సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సినదిగా తెలిపారు పంటల వారీగా ఇన్సూరెన్స్ వివరములు వరి ఎకరాకు రూ.168 , మినుము ఎకరాకు రూ.38, శనగ ఎకరాకు రూ.56, పెసర రూ.36, వేరుశనగ రూ.60 చెల్లించాలని వివరించారు. మీ గ్రామ పరిధిలోని రైతు సేవ కేంద్రంలోని వ్యవసాయ ఉద్యానవన సహాయకులు సంప్రదించి పై తెలిపిన పంటలకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవలసినదిగా తెలియజేశారు. పొగాకు, మిరప, శనగ విత్తుకునే రైతులు నేలద్వారా సంక్రమించే ఎండు తెగులు, మొదలుకుళ్ళు, వేరుకుళ్ళు తెగుళ్లను నివారించడానికి 2కిలోల ట్రైకోడర్మావిరిడె, 2 కిలోల సూడోమోనాస్ జీవ శిలీంధ్ర నాశినులను 100 కిలోల పేడ ఎరువులో కలిపి 15 రోజులు నీడలో మగ్గబెట్టి ఎకరా పొలంలో తేమ వున్నపుడు చల్లుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు పి గౌతమి, సురేష్ పశుసంవర్ధక శాఖ నుండి సహాయకులు సిహెచ్ కొండారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పిడూరు స్మశానంలో మొక్కలు : మన్నెమాల

**విశాలాంధ్ర -మనబోలు:** మనుబోలు మండలం పిడూరు స్మశానంలో మన్నె మాల సాయి మోహన్ రెడ్డి మంగళ వారం మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకట రమణారెడ్డి సర్పంచ్ వెంక రెడ్డి సహాయ సహకారాలతో తమ తల్లిదండ్రుల పేరుతో నిర్మించిన మహా ప్రస్థానంలో తన సొంత నిధులతో చెట్లు నాటడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మౌలిక సదుపాయాలు కూడా కల్పించామని అన్నారు. ఎన్ఆర్ఎస్ సౌజన్యంతో స్మశానం అభివృద్ధి పదంలో పయనించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. స్మశాన అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని నీలకంటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ముస్తాబు చేస్తున్నామని తెలిపారు. భక్తులందరూ భక్తిశ్రద్ధలతో భగవంతుని కృపకు పాలు పంచు కోవాలని కోరారు.

# దొంగ పాస్ పుస్తకాలు సృష్టించిన వైకాపా నేత రిమాండ్

**విశాలాంధ్ర -మనుబోలు:**మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామ వైకాపా నేత చెందలూరు శ్రీనివాసులును మనుబోలు పోలీసులు సోమవారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ఎస్సై రాకేష్ మీడియాతో మాట్లాడుతూ తాహసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య ఫిర్యాదు మేరకు దొంగ పాస్ పుస్తకాలు సృష్టించిన సదరు నేతపై విచారణ జరిపించి గూడూరు కోర్టుకు మంగళవారం హాజరు పరచడం జరిగింది. గూడూరు కోర్టులో నిందితుడికి రిమాండ్ విధించారు. తమ నేతపై కావాలనే లేని పోనీ కేసులు బనాయించి రిమాండ్‌కు పంపారని వైసీపీ శ్రేణులు ఖండిస్తున్నాయి.

# ఆత్మకూరులో పొలం పిలుస్తుంది

**విశాలాంధ్ర - ఉలవపాడు** :ఉలవపాడు మండలంలోని ఆత్మకూరు గ్రామం, చాకిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఉద్యాన అధికారి జ్యోతి మామిడి తోటల రైతులతో మాట్లాడుతూ నవంబర్ నెలలో పూత రావడానికి తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు, యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు. ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్, తైవాన్ స్ప్రేయర్, మినీ ట్రాక్టర్ 50 శాతం రాయితీకి అందుబాటులో ఉన్నాయి అని ఉద్యాన అధికారి తెలియజేశారు. అనంతరం చాకిచెర్ల గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తిరుమల జ్యోతి మాట్లాడుతూ వరి నారు మళ్లు గురించి రైతులకు వివరించారు.

# హైకోర్టు బార్ కౌన్సిల్ సెక్రెటరీ పద్మలతని కలిసిన జిల్లా యస్ సి.అండ్ యస్ టి. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు

**విశాలాంధ్ర-కావలి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్ పద్మలత ను మంగళవారం జిల్లా ఎస్ సి అండ్ ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రముఖ న్యాయవాది ఐ సాయి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా సాయి ప్రసాద్ సెక్రటరీతో మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ స్టాంపులు అన్ని బార్ అసోసియేషన్లకు త్వరితగతిన సరఫరా చేసి కొరత లేకుండా చూడాలని ఆమెను కోరినారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు ఏ.యస్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను బకాయిలపేరుతో బెదిరించడం సరికాదు- ఏఐవైఎఫ్

**విశాలాంధ్రబ్యూరోనెల్లూరు** :ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కి ఇంటి పన్ను బకాయిల పేరుతో అధికారులు బెదిరించడం సరికాదని ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా షేక్ మున్నా మాట్లా డుతూ ఇంటి పన్ను బకాయిలను 24 గంటల లోపల చెల్లించాలని పక్షాన ఇంటి కరెంట్ కట్ చేస్తాం వాటర్ సప్లై కట్ చేస్తామని చెప్పి అధికారులు ఇళ్లకి వచ్చి ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తున్నారు. గతంలో నోటీసులుఇచ్చేవారు. సచివాలయం సిబ్బంది నోటీసులు ఇచ్చి వెళ్లి పోయారు. ఇప్పుడు అధికారులు వచ్చి నోటీసులు ఉన్నాయి మీరు వెంటనే ఆ నోటిఫికేషన్ తీసుకొని ఇంటి పన్నుబకాయిలుఇప్పటికిప్పుడే ఇంటి పన్ను మొత్తం కట్టకపోతే మీ కరెంట్ కట్ చేస్తాం, వాటర్ సప్లై ఇస్తామని చెప్పి ఇళ్ల వద్దకు వచ్చి ప్రజలను హింసిస్తున్నారు దీని పై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, కమిషనర్ దీని పైన దృష్టి ఉంచి పేద తరగతి మధ్యతరగతి కుటుంబాలకు పన్ను బకాయి కట్టే గడువుని పొడిగించాల్సిందిగా కోరారు. పన్నురెండు,మూడు బకాయిలను ఒక్కసారి చెల్లించాలంటే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నందున విడతలవారీగా బకాయిలను వసూలు చేయాలని కట్టించుకోవాల్సిందిగా కోరుతున్నాం.కరెంట్ బిల్లే కట్టుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా నిత్యవసర సరుకులు అయితే ఆకాశానికి అంటుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో మున్సిపల్ శాఖ ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ప్రజలను ఇబ్బంది పెట్టడమేనని మున్నా అన్నారు. కనుక ఈ విషయంపై కార్పొరేషన్ కమిషనర్ మంత్రి నారాయణ మీరు దృష్టి పెట్టి ఈ సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చూడాలనిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి వాహనాల మధు, బాదుల్లా రియాజ్ ఖాజా మునీర్ ఖాదర్ పాల్గొన్నారు.

# అమ్మకం దారులు విత్తనాల మొలకశాతాన్ని పరీక్షించాలి

**విశాలాంధ్ర-బిట్రగుంట:** బోగోలుమండలంలోని జక్కపల్లి గూడూరు, అనంత బొట్లవారికండ్రిక, బోగోలు గ్రామాలలోని విత్తన దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ శాఖఅధికారి ఎస్. విజయలక్ష్మి తనిఖీచేశారు. దుకాణంలోనిస్టాక్ రిజిస్టర్, బిల్లుబుక్కులను పరిశీలించిన ఆమెమాట్లాడుతూ, దుకాణదారులు వరివిత్తనములను రైతులకు అమ్మబోయేముందుగా మొలకశాతాన్నిపరిశీలించాలన్నారు. అలాగే కొనుగోలుచేసిన రైతులుదుకాణదారులువద్ద తప్పనిసరిగాబిల్లు తీసుకోవాలనిసూచించారు. అనంతరంబోగోలు బిట్ 3లో నిర్వహిస్తున్న పొలంపిలుస్తోంది.ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమెవెంట సచివాలయ వ్యవసాయశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయానికి స్థలం మంజూరు చేయాలి

**విశాలాంధ్ర -కావలి :** సామాజికవేత్త మాల కొండ రెడ్డి ప్రభుత్వ శాఖ గ్రంథాలయానికి స్థలాన్ని మంజూరు చేయాలని ప్రముఖ సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం మాలకొండ రెడ్డి కావలి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ వంశీకృష్ణగారికి విజ్ఞాపన పత్రం అందించారు. పూర్వం నుండి కావలి ప్రభుత్వ శాఖ గ్రంథాలయానికి భవనం లేక అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నడుపుతున్నారూ తరచుగా గ్రంథాలయ భవన యజమానులు ఖాళీ చేయించడం ద్వారా వివిధ ప్రాంతాలకు గ్రంథాలయం మారుతుంది. ప్రస్తుతం వెంగళరావు నగర్‌లో అద్దె భవనంలో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం గ్రంథాలయ భవనాన్ని నిర్మించడానికి ముందుగా స్థలాన్ని మంజూరు చేయాలని కావలి ఆర్డిఓ వంశీకృష్ణ గారిని వారి చాంబర్లో కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు.

# 'గ్రీన్ క్రాకర్స్ ని వాడండి-పర్యావరణను పరిరక్షించండి"

**విశాలాంధ్ర -కావలి** :కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తన కార్యాలయంలో మాట్లాడుతూ దీపావళి పండుగను ఆనందంగా, ఆరోగ్యంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. సాధారణ టపాకాయల్లో ఉండే రసాయనాలు ఆరోగ్యము పర్యావరణము రెండింటికి హానికరం. టపాకాయల నుండి వెలువడే నైట్రోజన్ఆక్సైడ్లు, సల్ఫర్ దయాక్సైడ్ వంటి హానికర వాయువులు ఊపిరితిత్తులను దెబ్బతీసి ఆస్తమా, బ్రాంకైటీస్ వంటి శ్వాసకోశ వ్యాధులను కలుగజేస్తాయని తెలియజేసినారు. కావున మన ఆరోగ్యము-మన పర్యావరణము మన చేతుల్లోనే ఉందని, వాటిని రక్షించుకోవడానికి తక్కువ హాని కలిగించే "గ్రీన్ క్రాకర్స్" ఉపయోగించాలని, సాధారణ టపాకాయల కంటే "గ్రీన్ క్రాకర్స్" లో కాలుష్యకారకాలు 30% తక్కువ. ఈ గ్రీన్ క్రాకర్స్ ను గుర్తించడానికి ప్యాకెట్ మీద "గ్రీన్ ఫైర్ వర్క్స్" ( నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ) అని రాసి ఉంటుందని, అదేవిధంగా రసాయనాలు ఉంటాయన్నారు. ప్లాస్టిక్ దీపాలకు బదులుగా మట్టి ప్రమిదలలో దీపాలు వెలిగించి, పర్యావరణాన్ని కాపాడాలన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర-రాపూరు:**పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో బా గంగా ఎస్పి ఆదేశాలతో రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ కృష్ణ,ఎస్ఐ వేంకట్ రాజెష్ అద్వార్యాన మంగళవారం రాపూరు ప్రభుత్వ వైద్యశాలలో బ్లడ్ క్యాంప్ మంగళవారం నిర్వహించారు. వైద్యశాల సూపరింటెండెంట్ సరస్వతి,డాక్టర్ హరిష్,బ్లడ్ క్యాంప్ ఇంచార్జి డాక్టర్ రెష్మలు నిర్వహించారు. బ్లడ్ క్యాంప్‌లో 35 మంది యువత రక్తదానం చేశారు.ఈ బ్లడ్ సేకరణలో ఏఎస్ఐవేంకటేశ్వర రావు, డాక్టర్ కందుకూరు మస్తన్ బాబు, బిజెపి మండల అధ్యక్షులు దూడల పెంచలయ్య, ఎంఆర్‌పిఎస్ అంకయ్యలు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీలో పారిశుధ్య పనులు

**విశాలాంధ్ర-రాపూరు:** రాపూరు మేజర్ పంచాయతీలో పారిశుధ్య పనులలో 7వ వార్డు సభ్యురాలు సయ్యద్ ఆరీఫా తన వార్డులో దగ్గ నుండి పారిశుధ్యంలో గాని, డ్రైనేజ్,వీధి లైట్లు,ఎప్పటి కప్పుడు బాధ్యతగా పంచాయతీ సర్పంచ్, కార్యదర్శితో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరి ష్కరించడం,విద్యావంతురాలు,గుడ్ షఫర్ ఇంగ్లీష్ మిడియం పాఠశాల ఉపాధ్యాయురాలు కావడంతో సయ్యద్ ఆరీఫా స్థానిక సమస్యలు పరిష్కరిస్తున్నారు.

# గిరిజనులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

**విశాలాంధ్ర- కావలి:** నెల్లూరు పట్టణం నివాసులు. సంయుక్త సేవా సంస్థ సభ్యులైనటువంటి కే.శ్రీనివాసరావు-ఎన్ సి.లలిత దంపతుల కుమారుడైన జై సాయిరాం భావన్ పేరు మీద కావలి పట్టణ పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజనులకు మంగళవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా చికెన్ బిర్యానీ ప్యాకెట్ల అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ నేటి దాతలు కే శ్రీనివాసులు -యన్ సి లలిత దంపతులు వారి కుమారుడు చనిపోయి కొన్ని సంవత్సరాలు గడిచినా, చనిపోయిన 29వ తేదీని పురస్కరించుకొని ప్రతి నెలా 29వ తారీఖున అనాథాశ్రమాలలో నిరుపేదలు ఉన్న ప్రదేశాలలో అన్నదానాలు నిర్వహిస్తారు. అలాగే వారి కుమారుడు జై సాయి రాం భావన్ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుతూ ఉన్నామని తెలిపారు.

# శుభకార్యంలో ఇరు వర్గాల ఘర్షణ

**విశాలాంధ్ర -కావలి :** కావలి పట్టణంలో ఆదివారం రాత్రి శుభకార్యంలో ఇరు వర్గాలకు చెందిన యువకులు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో శుభకార్యం నిర్వహకులకు సంబంధించిన కారు ధ్వంసం అయ్యింది. కాగా ఈ విషయంపై శుభకార్యం నిర్వహకులు కావలి వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులుతమదైన శైలిలో విచారణ జరిపారు. కాగా ఇరు వర్గాలు సంయ మనం పాటించాలని సూచించారు.

## గృహహింస నిరోధక చట్టం వచ్చి నేటికి 19 ఏళ్లు...ఆగని గృహహింస

**విశాలాంధ్ర-కావలి :** ఎన్నో మహిళా సంఘాల పోరాట ఫలితంగా సాధించుకున్న గృహహింస నిరోధక చట్టం 2005 లో ఆచరణ లోకి వచ్చిన రోజు అక్టోబర్ 26 అని, ఈ చట్టం అమల్లోకి వచ్చి 19 ఏళ్లు నిండి 20 వ యేటికి వచ్చిందని, అయినా మహిళలపై గృహ హింస ఆగలేదని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి. శారద, కార్యవర్గసభ్యులు షేక్ నూర్జహాన్, టీ సుజాత షేక్ ఫాతిమా, అరుణ తదితరులు ఆదివారం ఒక ప్రకటలో ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వరకట్న వ్యతిరేక చట్టం 1960 లో వచ్చినా , బాధితులకు న్యాయం జరగకపోగా , విచారణలో నిందితులు అని తేలిన వ్యక్తులు జైలు శిక్షకు గురైతే, బాధిత మహిళలు పుట్టినింట్లో భారంగా తయారై, బిడ్డలను పోషించే శక్తి లేక పలు ఇబ్బందులు పడటం గమనించిన మహిళా సంఘాలు పోరాడి గృహహింస నిరోధక చట్టం 2005 ను సాధించాయని గుర్తు చేశారు.కానీ దీనికి నియమించిన రక్షణాధికారులు ఎవరో, గృహహింస బాధిత మహిళలు ఎవరిని ఆశ్రయించాలో, ఈ చట్టం వలన కలిగే ఉపశమనాలు ఏమిటో తెలియక , భాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఇది సివిల్ చట్టం అని, వరకట్నవేధింపు చట్టం ప్రకారం 498/ఏ సెక్షన్ ప్రకారం నిందితునికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపేస్తుండటంతో, నిందితుడికి భయం లేకుండాపోయి మరలా అదే హింసకు పాల్పడుతున్నట్లు వివరించారు. భాధితులరాలైన భార్య, పిల్లలకు ఏ మాత్రం ఉపశమనం లేక వీధినపడుతున్నారని చెప్పారు. వరకట్న వేధింపుల చట్టాన్ని కొందరు మహిళలు దుర్వినియోగం చేయడం వలన 498/ఏ సెక్షన్ ప్రకారం అరెస్టు అయినవారికి స్టేషన్ బెయిల్ ఇస్తున్నారని గుర్తు చేశారు.శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా వేధింపులకు గురవుతున్న గృహహింస బాధిత మహిళలు, నెల్లూరు నగరంలో ప్రభుత్వాసుపత్రి వద్దగల " సఖి " ఆఫీసులో ఉండే రక్షణాధికారిణికి అర్జీ ఇవ్వాలని చెప్పారు. అలాగే కావలిలో ఆర్డీఓ కూడా రక్షణాధికారే అని, వారికి కూడా తాముపడిన హింసలు గురించి, హింసించిన కుటుంబంలోని వ్యక్తులెవరో భర్త, అత్తమామలు, ఆడపడుచులు, చివరకు పుట్టినింటివారు ఎవరైనాసరే తెలుపుతూ అర్జీ రక్షణాధికారికి ఇస్తే, వారు వివరాలు నమోదు చేసుకుని నిందితులు, బాధితులకు నోటీసులు పంపి, విచారించి న్యాయం చేస్తారని వివరించారు. విడాకులతో , క్రిమినల్ కేసులతో సంబంధం లేకుండా రక్షణ కల్పించేవిధంగా న్యాయం చేస్తారని తెలిపారు. గృహ హింసచట్టంపై మహిళల్లో అవగాహక కల్పించడానికి రక్షణాధికారులు విస్తారంగా గ్రామాలు,పట్టణాలు, నగరాల్లో సదస్సులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అపుడే గృహహింస నిరోధక చట్టం సార్ధకమై మహిళలు ప్రయోజనాన్ని పొందగల్గుతారని,ఈ అవగాహనా సదస్సులకు మహిళాసంఘాలను కూడా ఆహ్వానించాలని సూచించారు.

## పోలీస్ స్టేషన్‌లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**విశాలాంధ్ర-ఉదయగిరి:** స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం జరిగింది మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరాన్ని సిఐ వెంకట్రావు ప్రారం భించారు. అనంతరం మాట్లా డుతూ నెల్లూరు నోవా బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ కె కృష్ణకాంత్ డిఎస్‌పి పి.శ్రీధర్ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో రక్తదాన శిబిరం నిర్వహిం చామని తెలిపారు పోలీస్ సిబ్బంది పోలీస్ శ్రేయోభిలాషుల సహకారంతో ఈ రక్తదాన శిబిరం ను మొదటిసారిగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. రక్తదాన శిబిరానికి సహకరించిన రక్త దాతలకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. సమయ భావం కారణంగా పలువురికి తెలియ పరచలేక పోయామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వక్రత పోటీలు నిర్వహించారు. అనంతరం స్థానిక సినిమా హాలులో విద్యార్థుల్లో యువకుల్లో పోలీసుల స్ఫూర్తి నింపేందుకు చలనచిత్రాన్ని ప్రదర్శించారు రక్తదాన శిబిరంలో 84 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నోవా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌పురం ఎస్ఐ శివ కృష్ణారెడ్డి వరికుంటపాడు ఎస్ఐ రఘునాథ్ దుత్తలూరు ఎస్సై ఆదిలక్ష్మి నోవా బ్లడ్ బ్యాంక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఇసుక విధానంలో ఎస్సీ ఎస్టీ,బీసీలకు ఉపాధి కల్పించాలి

**విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన నూతన ఇసుక విధానంలో చట్ట ప్రకారం 50% బీసీ ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పించాలని ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య డిమాండ్ చేశారు. జడ్పీ సీఈవో మోహన్ రావు ఈ విషయమై ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాక్ట్ 25 ఆఫ్ 2019 చట్టం ప్రకారం నామినేషన్ పద్ధతిన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు దామాషా పద్ధతిన 50 శాతం రాయితీ ఇచ్చి ఇసుక రీచ్ లలో ఉపాధి కల్పించాలని తెలిపారు. దీనిపై చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయాలని కోరారు. సీఈవో ను కలిసిన వారిలో న్యాయవాది ఆసిఫ్, బహుజన ప్రజా సంఘ నాయకులు రవి, కరిముల్లా తదితరులు ఉన్నారు.

# ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి

### నెల్లూరు ఆయుర్వేదిక్ ఆసుపత్రి ప్రధాన వైద్యుడు డాక్టర్ ఎం గోవిందయ్య

**విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :** మానవ జననం జరిగినప్పటి నుండి ఆయుర్వేదం అందుబాటులో ఉందని, అదేవిధంగా దేవతలకు వైద్యంచేసిన ఘనత మహా ఋషి ధన్వంతరకి దక్కుతుందని, నెల్లూరు ఆయుర్వేదిక్ ఆసుపత్రి ప్రధాన వైద్యుడు డాక్టర్ ఎం గోవిందయ్య అన్నారు. మంగళవారం, ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా మహా ఋషి భావాతీత ధ్యానయోగ కేంద్రం బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యానికి పితామహుడు ధన్వంతరి అని, ప్రపంచంలో ఏ రోగాన్నైనా రాకుండా నిరోధించే శక్తి కేవలం ఆయుర్వేదికానికి ఉందన్నారు. అదేవిధంగా మానవులకు మానవ అవయాలలో జరిగే మార్పులు చేర్పులకు ఆయుర్వేద వైద్యం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తరతరాల నుండి వస్తున్న ఆయుర్వేద వైద్యం ద్వారా శస్త్ర చికిత్సలు అవసరం లేకుండా ప్రజలకు వైద్యం అందిస్తున్నామన్నారు.దీర్ఘకాల వ్యాధులను కూడా ఆయుర్వేదంతగ్గిస్తుంది అన్నారు. అడవిలో, గ్రామంలో, పట్టణంలో ఏ ప్రాంతంలోనైనా పేదలకు అందుబాటులో ఉండే గొప్ప వైద్యం ఆయుర్వేదమని ఆయన ప్రశంసించారు. ఆయుర్వేదానికి సంబంధించిన దినుసులు గతంలో ప్రతి ఇంట్లో ఉండేవని నాగరికత పేరున ఆయుర్వేదాన్నిదూరం చేసుకుని లక్షలాది రూపాయలు ఆరోగ్యం కోసం ఖర్చు పెట్టడం విచారకరమన్నారు. అమ్మలాంటి వైద్యం ఆయుర్వేదాన్ని మర్చిపోరాదని, ప్రతి ఒక్కరు దాని విషయాన్ని గుర్తించి చేయూతనివ్వాలన్నారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదానికి కావలసిన సహాయ సహకారాలు అందించడంఅభినందనీయమన్నారు.ఎలాంటి అనారోగ్యానికైనా తాము వైద్యంచేస్తామని ఆయన పేర్కొన్నారు. పిహెచ్ పి అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో డా.యం. గోవిందయ్య, డావినోద్, నజీర్ భాష గురూజీ, ఏ.జయ ప్రకాష్, యోగా నిర్వాహకులు ముత్యాల రవీంద్రలను ఘనంగా సత్కరించారు. ధన్వంతరి పూజ అనంతరం యాగాన్ని నిర్వహించి, ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పిహెచ్ పి నాయకులు ఉప్పరపాటిరామదాసు, గోరంట్ల శేషయ్య, చిట్లూరి వీరయ్య, నరసాపురం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలకు జిబిఆర్ విద్యార్థి

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** నెల్లూరు లోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన అండర్ 14 క్రికెట్ పోటీలలో ముత్తుకూరు విబిఆర్ స్కూల్ విద్యార్థి అయిన దుంపల ధవన్ తేజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ రమేష్, మేనేజర్ రాము, పిఈటి ప్రకాష్‌లు తెలిపారు. వివిఆర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన దుంపల దవం తేజ నవంబర్ 6,7తేదీలలో కోన సీమ జిల్లాలోని అమలాపురంలో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ పోటీలు ఈ జిల్లా జట్టుతో కలిసి ఆడతాడని, ఆ జట్టులో ధవన్ తేజం ఎంపిక చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ తదితరులు విద్యార్థిని అభినందించారు. ఈ విద్యార్థి మండల కేంద్రంలోని కొత్త దళితవాడకు చెందిన విద్యార్థి.

## బైక్ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**విశాలాంధ్ర -మర్రిపాడు :** బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి ని అరెస్ట్ చేసి మంగళవారం మండల కేంద్ర లోని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శ్రీనివాసరావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న బత్తల నవీన్ అనే వ్యక్తి ని ఈ నెల 24 వ తేదీన పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి రెండు బైక్ లను నిందితుడు నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.నిందితుడు నుంచి స్వాధీనం చేసుకున్న బైక్ లు 1,50000వేలు విలువ ఉంటుందన్నారు. ముద్దాయి ని కోర్టు కు హాజరు పరుస్తామని చెప్పారు. ప్రజలు తమ వాహనాలను భద్రంగా ఉంచుకోవాలని,వాహనాలను పార్క్ చేసేటప్పుడు తప్పకుండ తాళాలు తీస్కొని వెళ్లాలని వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. ఎవరైన దొంగతనాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పోలేరమ్మ అమ్మవారికి ప్రత్యేక గాజులతో అలంకరణ

**విశాలాంధ్ర:-మనుబోలు :** మనుబోలు కోదండరాంపురం దేవాంగులు వీధిలో వెలసి ఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారికి మంగళవారం పురస్కరించుకుని అమ్మవారికి విశేషంగా పంచామృతాలతో పసుపు కుంకుమలతో వివిధ రకాల సుగంధ దవ్యాలతో అభిషేకం నిర్వహించారు.ఇందులో భాగంగా దుర్గ హోమం నవావరణ పూజ దేవి ఖడ్గమాల అర్చన పూజలుజరుపబడ్డాయి.పోలేరమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా గాజులతో అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా పొట్టి నాగేంద్ర ,అనురాధా దంపతులు వ్యవహరించారు.మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలను నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన కోడూరు హెచ్‌ఎం అవధానం

**విశాలాంధ్ర-ముత్తుకూరు :** ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన కోడూరు హెచ్‌ఎం అవధానం సత్యనారాయణ మూర్తి అని తోటపల్లి గూడూరు వేణుగోపాల రెడ్డి జయ రామానాయుడు పేర్కొన్నారు. మండలంలోని కోడూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం గా పనిచేస్తున్న అవధానం సత్యనారాయణ ఈనెలఉద్యోగ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు 41 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఆయా మండలాలలో పనిచేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా వారు పేర్కొన్నారు. నిర్వహణలో ఎలాంటి సెలవులు వాడకుండా మెడికల్ లీవులను సైతం పక్కనపెట్టి పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేవారని తెలిపారు. ఇందుకూరుపేట ఎంఈఓ లు నాయక్ సునీల్ తమ సందేశాలలో సత్యనారాయణ మూర్తి కృషిని అభినందించారు. రాష్ట్ర యుటిఎఫ్ నేత బాబిరెడ్డి సత్యనారాయణమూర్తితో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తిని తోటపల్లి గూడూరు, ఇందుకూరు పేట ముత్తుకూరు మండలాల ఉపాధ్యాయులు బంధుమిత్రులు ఆయనను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ అభినందన సన్మాన కార్యక్రమంలో కోడూరు,ఉపాధ్యాయులు వి సుజాత వి మాధవి లక్ష్మి,సత్యనారాయణమూర్తి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.